సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 23 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 30.04.2025




2 లో

## భూ భారతి చట్టం రైతులకు శ్రీరామరక్ష

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- వరంగల్‌లో భూ భారతిపై అవగాహన సదస్సు

భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు ఈ చట్టం శ్రీరామరక్ష అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్‌లో భూ భారతి - 2025 చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతో పాటు రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడేలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

- సాయి కుటుంబాన్ని ఆదుకుంటాం
- సీఎంఓ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామలోని కుర్మ వాడ కి చెందిన పర్శ సాయి మల్లయ్య, లక్ష్మి అనే దంపతులు తమ చిన్న కుమారుడు సాయి మానసిక, శారీరక వైకల్యంతో బాధ పడుతున్నాడని.. తమ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున ఆ కుమారున్ని పోషించ లేకపోతున్నామని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకుంటూ గ్రీవెన్స్ లో అర్జీ పెట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో సీఎంవో కార్యాలయం ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ అధికారులను పర్శ సాయి నివాసానికి వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకొని.. నివేదిక సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ క్రమంలో మంగళవారం జనగామ ఆర్డీఓ గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్శ సాయి ఇంటికి వెళ్లి వారి పరిస్థితి ని గమనించి ప్రస్తుతం వారు ఉంటున్న నివాసం, ఆర్థిక పరిస్థితి గురించి కలెక్టర్‌కు వివరించారు. వారికి ఉన్న స్థలం లో ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వారికి ఉపాధి కల్పించుటకు, వారి కుమారుడు సాయికి మెరుగైన వైద్య సౌకర్యం కోసం నిమ్స్ కి పంపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

General News



# భూ భారతి చట్టం రైతులకు శ్రీరామరక్ష

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**వరంగల్‌లో భూ భారతిపై అవగాహన సదస్సు**

**వరంగల్, మన చౌరాస్తా :** భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని.. రైతులకు ఈ చట్టం శ్రీరామరక్ష అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్‌లో భూ భారతి 2025 చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతో పాటు రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ

రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించామని, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని అన్నారు. రైతుల వారసత్వంగా వచ్చే భూమిలో అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డ ఈ ధరణి నుంచి చిన్న చిన్న సమస్యలు మార్చుకొనుటకు ప్రతిదీ కోర్టు ద్వారా పరిష్కరించేందుకు నిరుపేద రైతులకు సాధ్యం కాలేదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రజా పాలన ప్రభుత్వ రైతు శ్రేయస్సు కోసం సమస్యలు పరిష్కరించుటకు రెండంచల వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచిందని అన్నారు. భూ భారతి చట్టం రైతుల పాలిట భద్రత నేస్తం అని అన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చామని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను అందులోని అంశాలను పరిశీలించి, రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, రైతులు సలహాలు సూచనలతో రూపొందించిన మార్గదర్శకాలతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. దేశం లోనే భూ సమస్యల పరిష్కారం కోసం అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్న మీ ఇంటి వద్దకే రెవెన్యూ అధికారులను పంపించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి వాటిని పరిష్కరిస్తారని అన్నారు.



## రైతులకు ఓ వరం..

ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం రైతుకు ఓ వరం లాంటిదని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఆత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కరనికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, వ్యక్తికి ఆధార్ భూమికి భూధార్ కార్డుల జారీ చేస్తున్నట్లు చట్టంలో ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పాటు వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని రైతులు పాల్గొన్నారు.





## తహసీల్దార్ ఎదుట ఆరుగురి బైండోవర్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట మండలంలో జనగామ అబ్కారి ఎస్సై రాధిక ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఆరుగురిని పట్టుకున్నారు. మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఐదుగురిని, బండనాగారం గ్రామంలో ఒకరిని అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ప్రకాష్‌రావు ఎదుట బైండోవర్ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ రవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**కొడకండ్ల, మన చౌరాస్తా :** కొడకండ్ల లోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సరైన తూకంతో నిర్ణీత గడువు లోగ చౌక ధరల దుకాణానికి సన్న బియ్యం చేరాలని.. అర్హులైన లబ్ధిదారులకు సన్నబియ్యం అందాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాలకుర్తి లోని వల్మిడి, శాంత పురం, దర్దేపల్లి, అలాగే కొడకండ్ల మండలంలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఏడునూతల ఐకేపీ, కడగుట్టతండాలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించి.. తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని ఎలాంటి ఆలస్యం చేయకూడదని, కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే ఒపీఎం ఎస్ లో నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులకు అదనపు కలెక్టర్ తెలిపారు . కార్యక్రమంలో మార్కెటింగ్, సివిల్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి సాయం

కొమురవెల్లి, మన చౌరాస్తా : కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన గొల్లపల్లి కనకయ్య కొన్ని రోజుల కింద మృతి చెందిన ఘటనను తెలుసుకొని ఆ కుటుంబానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ఎస్ యువ నాయకుడు బొంగు రాజేందర్ రెడ్డి 50 కేజీల రైస్ బ్యాగ్స్ అందజేశారు. కార్యక్రమంలో కొమరవెల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి ఆంజనేయులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గజ్జ వెంకటేష్, లింగంపల్లి అజయ్ పాల్గొన్నారు.

General News



# కొనుగోళ్లను సజావుగా సాగాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం గానుగుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉప కేంద్రంలో ఉన్న ఔషధాల గడువు తేదీని పరిశీలించి, సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. తదనంతరం జిల్లాలోని వడ్లకొండ రోడ్డు ఉన్న సఖి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హుస్సేన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన వేగవంతం చేయాలి



**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, పింఛన్లు, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్, జల శక్తి అభియాన్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలచే పెండింగ్ పనులు, జాతీయ ఆరోగ్య మిషన్ ఉప కేంద్రాల పనులపై సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఎంపీఓలు, ఏఈలు, డీఈలు, ఈఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్లకు మొత్తం 1,45,856 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1,45,417 దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తయిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలని పరిశీలన అధికారులను ఆదేశించారు.



# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ 2025 కు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నీట్ 2025 పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్ 2025 పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా నుంచి 582 మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరికి జిల్లా కేంద్రంలోని గీతా నగర్ లో గల ఏబీవీ డిగ్రీ కళాశాలలో 504 మంది అభ్యర్థులు, అలాగే పెంబర్తిలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఐఎస్ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో 78 మంది అభ్యర్థులకు 2 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. అదే విధంగా పరీక్ష రాసే సమయానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. అభ్యర్థులు హ్యాండ్ కర్చీఫ్, మొబైల్ ఫోన్లు, వాచ్, బెల్ట్, పెన్, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున్ రావు, ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ నాయక్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, తదితరులు పాల్గొన్నారు.





## హిట్–3తో వస్తున్న

# నాని

హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మీదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుంది. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచింది. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యింది. ఇప్పడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుంది. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోంది. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి ధండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుంది. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.